ఏవోకు వినతిపత్రం ఇస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ ఉద్యోగులు

వేతనాలు ఇప్పించండి

విద్యానగర్, మార్చి 11: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న తమకు మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని అర్బన్ హెల్త్ సెంటర్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏవో ఖాదర్‌కు వినతిపత్రం అందజేశారు. లెప్రసీ బిల్లులు ఇవ్వకుంటే సర్వే చేయమన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు సంపూర్ణ, స్వరూపారాణి, సంతోషి, రమాదేవి, పూలమ్మ, స్రవంతి, రాజశ్రీ, ముబీనా తదితరులు ఉన్నారు. వీరితోపాటు ఆశ కార్యకర్తలు సైతం లెప్రసీ సర్వే బిల్లులు చెల్లించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండో విడుత గొర్రెల పంపిణీ చేపట్టాలి

కలెక్టరేట్/ తెలంగాణ చౌక్, మార్చి 11: జిల్లాలో రెండో విడుత గొర్రెల పంపిణీ సత్వరమే చేపట్టాలని గొర్రెల పెంపకందారుల సహకార సంఘ సభ్యులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. గొర్రెల కోసం అప్పులు తెచ్చి ప్రభుత్వ ఖాతాలో జమ చేస్తే, కొత్త ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందించి, సంబంధిత అధికారిని వివరాలడిగి తెలుసుకున్నారు. వారి సమస్య పరిష్కరించాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలయ్య, నాయకులు ఎల్కపల్లి లచ్చయ్య, కడారి వీరయ్య, కోరె గట్టయ్య, కచ్చు లింగయ్యతో పాటు పలువురు ఉన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

సమస్యలు పరిష్కరించండి

తిమ్మాపూర్ రూరల్, మార్చి 11: తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పంచాయతీ కార్మిక సంఘం మండల నాయకులతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కలిసేందుకు క్యాంప్ కార్యాలయానికి రాగా, ఆయన అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న జీతాలు తక్షణమే చెల్లించాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేసి వేతనాలను పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు బుడిగి అంజయ్య, నాయకులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మహిళా కళాకారులకు అండగా నిలబడతా

మొలంగూర్‌లో మహిళా దినోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

శంకరపట్నం, మార్చి 11: మహిళా కళాకారుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అండగా నిలబడతానని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొలంగూర్ శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో జిల్లా సాంస్కృతిక కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా కళాకారుల సమ్మేళనం–కళాకారుల సమాఖ్య 36వ వార్షికోత్సవం, 'ఏ ప్రోగ్రెసివ్ రెండరింగ్' అనువాద పుస్తకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అలిశెట్టి ప్రభాకర్ రచించిన 'ఏ ప్రోగ్రెసివ్ రెండరింగ్' 'సిటీ లైఫ్' కవితా సంపుటిని కొత్తకొండ మనోజ్‌కుమార్ తెలుగు నుంచి ఇంగ్లిష్‌లోకి అనువదించగా, ఎమ్మెల్యే పుస్తకాన్ని ఆవిష్కరించారు. చిన్న వయసులోనే అనువాద రచనలో పేరు గడించిన యువ రచయిత మనోజ్‌కుమార్‌ను ప్రముఖ కవి, రచయిత వారాల ఆనంద్ ప్రశంసించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దంపతులను కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో పలు కళా రంగాల్లో కృషి చేస్తున్న మహిళామణులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్, సాంస్కృతిక సంస్థలు, కళాకారుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు వైఎస్ శర్మ, మండలాధ్యక్షుడు పడాల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు బోళ్ల కొమురన్న, మహిళా కళాకారులు పాల్గొన్నారు.

సహకార సంఘం గోదాం నిర్మాణానికి భూమిపూజ

మానకొండూర్ రూరల్/ మానకొండూర్, మార్చి 11: దేవంపల్లి గ్రామంలో సహకార సంఘం గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సొసైటీ అధ్యక్షురాలు కసిరెడ్డి లత–ప్రభాకర్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం పాలకవర్గాన్ని ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గం, సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ శాఖల మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఎంపీడీవో కార్యాలయ మహిళా సిబ్బందిని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దంపతులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచన, ఎంపీడీవో నర్సయ్య, సీడీపీవో సబిత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'వినోద్‌కుమార్‌కే ప్రజామద్దతు'

సైదాపూర్, మార్చి 11: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కే ప్రజామద్దతు ఉంటుందని పార్టీ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు కరీంనగర్‌లో నిర్వహించే కదనభేరి సభకు మండలం నుంచి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

పోషణ్ పక్వాడా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కలెక్టరేట్, మార్చి 11: మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగనున్న పోషణ్ అభియాన్ వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోషణ్ పక్వాడా వాల్‌పోస్టర్‌ను కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులతో కలిసి, ఆవిష్కరించారు. వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, జిల్లా సంక్షేమాధికారి ఎం సరస్వతి, వైద్యాధికారి డా.సుజాత, మార్కెటింగ్ అధికారి పద్మావతి, మెప్మా పీడీ రవీందర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పీఎఫ్ కమిషనర్‌కు వినతి

విద్యానగర్, మార్చి 11 : ఎంప్లాయిస్ పీఎఫ్ ద్వారా రికవరీ చేసిన డబ్బుల్లో నుంచి పెన్షన్ రూ.7500, డీఏ ఇవ్వాలని భార్యాభర్తలకు మెడికల్ ఫెసిలిటి కల్పించాలని ఈపీఎస్ 95 పెన్షనర్స్ ఆర్టీసీ, ఎఫ్‌సీఐ, కోఆపరేటివ్ బ్యాంక్, హౌసింగ్ కార్పొరేషన్, భారత్ ఖాదీ బండార్ రిటైర్డ్ ఎంప్లాయిస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వంగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ పీఎఫ్ కమిషనర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేశారు. కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడప కోటేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఈ తిరుమల్ రెడ్డి, గడప సత్యనారాయణ, ఏఎం రెడ్డి, సూర్యారావు, జనార్దన్, ఆంజనేయులు, మురళి, అస్లాంపాషా, రవీందర్, రాంచంద్రం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా అల్ఫోర్స్ 'అస్త్రా'

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బాలలత, నరేందర్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, మార్చి 11: జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్ అల్ఫోర్స్ పాఠశాల వార్షికోత్సవాన్ని నగరంలోని ఓ ప్రైవేట్ హాల్‌లో అస్త్రా పేరుతో అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ పోటీ పరీక్షల శిక్షకురాలు బాలలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు సడలని విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం, విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూ ఆక్రమణ కేసులో ఇద్దరి అరెస్ట్

రాంనగర్, మార్చి 11: నగరంలోని కిసాన్‌నగర్ ప్రాంతంలో ఏళ్ల తరబడిగా పట్టా ఉన్న భూమిని తప్పుడు రికార్డులు సృష్టించి అమ్మిన కేసులో నిందితుల్లో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. కిసాన్ నగర్ లొకాలిటిలో సర్వే నంబర్ 89/బీలో గల సుమారు 30 గుంటల భూమిని జనగామ నర్సింగరావు, తిరుమల రావు అనే వ్యక్తులు సుంచు దుర్గయ్యకు విక్రయించారు. అతడి నుంచి 1970 సంవత్సరంలో విలాసాగరం మల్లయ్య అనే వ్యక్తి కొనుగోలు చేశాడు. ఆయన మరణాంతరం భార్య విలాసాగరం ఓదమ్మ ఆ భూమికి పట్టాపాస్ బుక్కు పొందింది. ఎనిమిది ప్లాట్లు చేసి విక్రయించింది. కొనుగోలు చేసిన వారు తమ ప్లాట్ల చుట్టూ బేస్‌మెంటు కూడా కట్టుకున్నారు. కానీ, కేవలం పాస్ బుక్కు మీద ఖాతా నంబర్ లేదన్న విషయం తెలుసుకున్న బాషబోయిన శ్రీనివాస్ (వన్నారం నివాసి) గతంలో సదరు భూమి విక్రయించిన యజమానుల మనుమలు అయిన జనగామ కిషన్ రావు, జనగామ లక్ష్మణ రావుతో కుమ్మక్కయ్యాడు. రెవెన్యూ అధికారులు జారీ చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి, ఓదమ్మ పాస్ పుస్తకాన్ని క్యాన్సిల్ చేయించి, ఒక ప్లాట్‌ను సేల్ డీడ్ చేశారు. దాంతో వెంటనే ఇరుకుల్ల శిరీష అనే బాధితురాలు, కోర్టుద్వారా ఉత్తర్వులు తెచ్చుకుని, తదుపరి రిజిస్ట్రేషన్లు జరుగకుండా ఆ భూమిని ప్రొహిబిషన్ లిస్ట్‌లో పెట్టినప్పటికీ, అక్కడ కూడా పలు తప్పుడు డాక్యుమెంట్లు పెట్టి, ఎస్ఆర్‌వోను కూడా మ్యానేజ్ చేసి, 22 గుంటల భూమిని కొక్కుల వెంకటేశ్వర్ రావు అనే వ్యక్తికి విక్రయించారు. కొక్కుల వెంకటేశ్వర్ రావు ఆ స్థలంలో ఎక్స్‌కవేటర్లతో బేస్‌మెంట్లను కూలగొట్టి, రౌడీలతో బెదిరించి, వాళ్ల భూమి లాక్కుని, అందులో షెడ్లు, బోర్లు వేసి ఆక్రమించాడు. పైగా తానే బాధితులపై సీపీకి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. జనగామ కిషన్ రావు, జనగామ లక్ష్మణ రావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మిగతా వారు పరారీలో ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత నారదాసు లక్ష్మణ్‌రావు

కరీంనగర్ కదనభేరికి కదలిరండి

హుజూరాబాద్‌టౌన్ మార్చి11: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 12న కరీంనగర్‌లో నిర్వహించనున్న కదనభేరి బహిరంగ సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, పార్లమెంట్ ఎన్నికల హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని హుజూరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. నియోజకవర్గం నుంచి 25 వేలకు పైగా మందిని తరలించేలా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెలు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో విద్యార్థులు, రైతుల సమస్యలపై బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ పోరాటం చేస్తాయన్నారు. ఈసారి జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక అయిన బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల పాలనలో ఎంపీ బండి ప్రజల సమస్యలను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకుడు వర్ధినేని రవీందర్‌రావు తదితరులున్నారు.

నాగరాజు సురేంద్రకు కేంద్ర సాహిత్య అవార్డు

నాగరాజు సురేంద్ర

కమాన్‌చౌరస్తా, మార్చి 11: కేంద్ర సాహిత్య అకాడమీ ప్రకటించిన అవార్డుల్లో కరీంనగర్ జిల్లా వాసికి మరోమారు అనువాద రచనల్లో గౌరవం దక్కింది. జిల్లాకు చెందిన డాక్టర్ నాగరాజు సురేంద్ర 'ఎలనాగ' పేరుతో సాహితీవేత్తగా, కవిగా, భాషావేత్తగా, విమర్శకుడిగా, అనువాదకుడిగా బహుముఖంగా సాహిత్యరంగంలో కృషి చేస్తుండగా, ఆయన 2017లో అనువాదం చేసిన 'గాలిబ్ నాటి కాలం' నవలకు 2023 సంవత్సరానికి గానూ కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద రచన విభాగంలో పురస్కారం వరించింది.

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తపల్లి, మార్చి 11 : కరీంనగర్‌లోని ఖేలో ఇండియా జూడో సెంటర్‌లో జూడో కోచ్ నియామకానికి ఎన్ఐఎస్ డిప్లొమో, సీనియర్ నేషనల్ క్రీడాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడాశాఖాధికారి బీ శ్రీకాంత్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన వారు ఈ నెల 15వ తేదీలోగా అంబేద్కర్ స్టేడియంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

సమస్త తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, GADDAM RANJITHA, R/o. 5-51/B, Shatrajpally, Vemulawada, Rajanna Sircilla, TS, Have changed my name as KALLEM RANJITHA, W/o. KALLEM THIRUPATHI REDDY NT-328086

★I, Tadaka Shylaja S/o. Laxman R/o. H.No. 2-3-30, Ashok Nagar, Sircilla TS have changed my name as Mora Shailaja W/o. Mora Srihari NT-328086

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
అదనపు లైన్లకు
50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, మార్చి 11: ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించే ప్రజావాణికి ఈసారి దరఖాస్తులు వెల్లువెత్తాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు కలెక్టర్ పమేలా సత్పతికి అర్జీలు అందించి, తమ సమస్యలు చెప్పుకొన్నారు. వారి సమస్యలను ఓపికగా విన్న కలెక్టర్ పమేలా సత్పతి, ఫిర్యాదుదారులు అందించిన అర్జీలు సమగ్రంగా పరిశీలించి, సత్వరమే పరిష్కార మార్గం చూపాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచొద్దని, గ్రీవెన్స్‌కు అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులపై బుధవారం నుంచి సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు, తదితర అంశాలతో మండలాల అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ అంశంలో నిర్లక్ష్యం వహించొద్దని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్‌తో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

- పరిష్కారంపై కలెక్టర్ స్పష్టమైన హామీ

మెడికల్ షాపుల్లో తనిఖీలు చేపట్టాలి

జిల్లా వ్యాప్తంగా మెడికల్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలి. గత కొద్ది నెలలుగా షాపుల్లో నాసిరకం మందులు విక్రయిస్తూ, అమాయక రోగులను నిలువుదోపిడీ చేస్తున్నారు. యాంటీ బయోటిక్స్ ఇంజక్షన్లు విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ఎలాంటి లైసెన్సు లేకుండానే నగరంలో అనేక చోట్ల మందుల దుకాణాలు వెలిశాయి. ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు.

-బ్రహ్మణపల్లి యుగేంధర్, ఆలిండియా యూత్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి

రిజిస్ట్రేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

కరీంనగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు దండిగా సాగుతున్నాయి. రూరల్ తహసీల్ కార్యాలయంలో కూడా ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయి. బొమ్మకల్ గ్రామ పరిధిలోని అనేక సర్వేనంబర్లలో వందల ఎకరాల్లో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసిన్రు. నాలా, కన్వర్షన్ పన్నులు చెల్లించకుండా విక్రయాలు జరుపుతూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నరు. వీటిపై విచారణ జరిపి అక్రమాలకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-బాబు, సామాజిక ఉద్యమకారుడు, బొమ్మకల్

సమాంతరంగా అన్ని డివిజన్ల అభివృద్ధి

డివిజన్లలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

- మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, మార్చి 11: నగర అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, నగరంలోని అన్ని డివిజన్లను సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. సోమవారం 9, 11వ డివిజన్లలో రూ.21 లక్షలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కోతిరాంపూర్ నుంచి కట్టరాంపూర్ రోడ్డుకు కలిసే గిద్దెపెరుమాండ్ల లింకు రోడ్డును స్మార్ట్ రోడ్డుగా మార్చుతున్నామని తెలిపారు. త్వరలోనే ఈ పనులను పూర్తి చేస్తామన్నారు. తాగునీటికి ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఐలేందర్, ఆకుల నర్మదానర్సయ్య, కంసాల శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో దుష్ప్రచారం తగదు

కలెక్టరేట్, మార్చి 11: చేనేత కార్మికుల సంక్షేమంపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం తగదని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎస్.చరణ్ అన్నారు. గత కొన్నేళ్లుగా వారికి అందుతున్న సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి అభద్రతా భావానికి లోనుకాకుండా కార్మికులు తమ వృత్తిని కొనసాగించాలని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

ఎన్నికల బాండ్ల వివరాలను ప్రకటించాలి

తెలంగాణచౌక్, మార్చి 11: ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, వాటి వివరాలను ఎన్నికల సంఘానికి అందించాలన్న డిమాండ్‌తో సోమవారం నగరంలోని ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గీట్ల ముకుందరెడ్డి, వర్ధ వెంకటరెడ్డి, జిల్లా సభ్యుడు శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేశ్, నాయకులు అరవింద్, సాయి, శ్రీకాంత్, చందు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

సైదాపూర్, మార్చి11: విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి సూచించారు. సోమవారం లస్మన్నపల్లిలో సింగాపూర్ మీఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల వేసవికాల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హనుమకుమార్, గ్రామ ప్రత్యేకాధికారి గిరిశ్‌బాబు, మాజీ సర్పంచ్ కాయిత రాములు, కార్యదర్శి శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి, మెంబర్ పోతిరెడ్డి హరీశ్‌రావు పాల్గొన్నారు.

హైకోర్టు జీపీకి సన్మానం

కోర్టుచౌరస్తా, మార్చి 11 : రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్ల సందర్శనలో భాగంగా సోమవారం కరీంనగర్ బార్ అసోసియేషన్‌కు వచ్చిన హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు, హైకోర్టు గవర్నమెంట్ ప్లీడర్ (జీపీ) బైరిపాక జయాకర్‌ను కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘునందన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం న్యాయవాద సంక్షేమ కార్యక్రమాలు, సమస్యల గురించి చర్చించారు. కార్యక్రమంలో పీపీ గడ్డం లక్ష్మణ్, సీనియర్ న్యాయవాదులు, పురెళ్ల రాములు, సజన్ కుమార్, గడ్డం లక్ష్మణ్, చామనపల్లి రమేశ్, సిరికొండ శ్రీధర్ రావు, డీ లక్ష్మణ్ రావు, జూనియర్ న్యాయవాదులు బొమ్మకంటి వెంకటేశ్, మంద రవీందర్, పొన్నాల స్వరూప, స్రవంతి, అనూష, తిప్పరాపు సురేశ్, ఉదయ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పథకాలు అందక ప్రజల అవస్థలు

నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తులు ఇచ్చేందుకు బారులు తీరిన ప్రజలు

కార్పొరేషన్/కరీంనగర్ రూరల్/ శంకరపట్నం, మార్చి 11: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ఇటీవల అమలు చేస్తున్న 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ, గ్యాస్ సబ్సిడీ పథకాల కోసం ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నది. ఇప్పటికే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా పథకాలు వర్తించకపోవడంతో మరోసారి అర్జీలు పెట్టుకునేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయానికి నగర వాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శంకరపట్నం, కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు మానుకుని అక్కడే పడిగాపులు పడ్డారు.

టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షుడిగా మారం జగదీశ్వర్

కొత్తపల్లి, మార్చి 11: తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షుడిగా జిల్లావాసి, ఆసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా కొనసాగుతున్న మారం జగదీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని కేంద్ర సంఘం భవనంలో సోమవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలపగా, ఆయన ఎన్నిక లాంఛనమైందని జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మారం జగదీశ్వర్‌ను ఘనంగా సన్మానించారు.

హుజూరాబాద్ దవాఖాన తనిఖీ

హుజూరాబాద్ టౌన్, మార్చి11: హుజూరాబాద్ ఏరియా దవాఖానను సోమవారం డీసీహెచ్ఎస్ డాక్టర్ ఎల్ కృష్ణప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని వివిధ విభాగాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. దవాఖానలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి, డాక్టర్ పీ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ అర్చన తదితరులున్నారు.

వింధ్యావ్యాలీలో వీడ్కోలు హంగామా

వేడుకల్లో విద్యార